## Andhra Pradesh Governors

గవర్నర్ రాష్ట్రానికి అధిపతి. 1953 నుండి ఇప్పటి వరకు అధికారంలో ఉన్న ఆంధ్ర రాష్ట్రం మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో సహా ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్‌ల జాబితాను ఇక్కడ అందిస్తున్నాము. విజయవాడలో ఉన్న రాజ్ భవన్ గవర్నర్ అధికారిక నివాసం. 24 ఫిబ్రవరి 2023 నుండి ప్రస్తుత గవర్నర్ S. అబ్దుల్ నజీర్.

ఆంధ్రప్రదేశ్ లో అత్యంత ముఖ్యమైన మరియు ప్రతిష్టాత్మకమైన పరీక్షలు గ్రూప్-1,2,3 మరియు పోలీస్ మరియు రెవెన్యూలలోనికి చాలా మంది అభ్యర్థులు ఈ ప్రతిష్టాత్మక ఉద్యోగాల్లో కి ప్రవేశించడానికి ఆసక్తి చూపుతారు.దీనికి పోటీ ఎక్కువగా ఉండడం కారణంగా, అధిక వెయిటేజీ సంబంధిత సబ్జెక్టులను ఎంచుకుని స్మార్ట్ అధ్యయనంతో ఉద్యోగం పొందవచ్చు. ఈ పరీక్షల యొక్క వెయిటేజీలో జనరల్ స్టడీస్ ఒక భాగమైన Static GK ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది.

## List of Andhra Pradesh Governors ఆంధ్రప్రదేశ్ గవర్నర్లు

- ఆంధ్రప్రదేశ్ కి అత్యధిక కాలం పాటు గవర్నర్ గా పనిచేసిన వారు **E. S. L. నరసింహన్ - 3495 రోజులు**
- అత్యల్ప కాలం పాటు గవర్నర్ గా పనిచేసిన వారు **జస్టిస్ B.J. దివాన్ -78 రోజులు**
- ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ప్రధాన కార్యాలయం - **రాజ్ భవన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.**
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా గవర్నర్లుగా పనిచేసినది - సరాదా ముఖర్జీ, కుముద్ బెన్ జోషి
- ఆంధ్ర రాష్ట్ర మొదటి గవర్నర్ - చందూలాల్ మాదవ్ త్రివేది (సీఎం త్రివేది)
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదటి గవర్నర్ - సీఎం త్రివేది

| S.No | Name | Period |
|---|---|---|
| 1 | చందూలాల్ మాధవ్‌లాల్ త్రివేది | 1953-1957 |
| 2 | భీమ్ సేన్ సచార్ | 1957-1962 |
| 3 | సత్యవంత్ మల్లన్న శ్రీనగేష్ | 1962-1964 |
| 4 | పట్టం ఎ. థాను పిళ్లై | 1964-1968 |
| 5 | ఖండూభాయ్ కసంజీ దేశాయ్ | 1968-1975 |

# List of Andhra Pradesh Governors

| S.No | Name | Period |
|---|---|---|
| 6 | ఎస్ ఓబుల్ రెడ్డి | 1975-1976 |
| 7 | మోహన్‌లాల్ సుఖాడియా | 1976 |
| 8 | ఆర్ డి భండారే | 1976-1977 |
| 9 | జస్టిస్ B.J. దివాన్ | 1977 |
| 10 | శారదా ముఖర్జీ | 1977-1978 |
| 11 | కె.సి. అబ్రహం | 1978-1983 |
| 12 | ఠాకూర్ రామ్ లాల్ | 1983-1984 |
| 13 | శంకర్ దయాళ్ శర్మ | 1984-1985 |
| 14 | కుముద్బెన్ మణిశంకర్ జోషి | 1985-1990 |
| 15 | క్రిషన్ కాంత్ | 1990-1997 |
| 16 | జి. రామానుజం | 1997 |
| 17 | సి. రంగరాజన్ | 1997-2003 |
| 18 | సుర్జీత్ సింగ్ బర్నాలా | 2003-2004 |
| 19 | సుశీల్ కుమార్ షిండే | 2004-2006 |
| 20 | రామేశ్వర్ ఠాకూర్ | 2006-2007 |
| 21 | నారాయణ్ దత్ తివారీ | 2007-2009 |
| 22 | E. S. L. నరసింహన్ | 2009 - 2019 |

| S.No | Name | Period |
|---|---|---|
| 23 | బిశ్వభూషణ్ హరిచందన్ | 2019 - 23 February 2023 |
| 24 | S. అబ్దుల్ నజీర్ | 24 February 2023 - Present |

## Syed Abdul Nazeer | సయ్యద్ అబ్దుల్ నజీర్



- సయ్యద్ అబ్దుల్ నజీర్ భారతదేశ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 24వ గవర్నర్‌గా పనిచేస్తున్నారు.
- ఆయన కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి కూడా.
- ఆయన 12 ఫిబ్రవరి 2023న ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు.
- అబ్దుల్ నజీర్ కర్ణాటకలోని కెనరా ప్రాంతానికి చెందిన ముస్లిం కుటుంబంలో జన్మించాడు, అది కర్ణాటక తీరప్రాంతం.
- అతను బెలువాయి/మూడ్‌బిద్రిలో పెరిగాడు మరియు మూడ్‌బిద్రిలోని మహావీర కళాశాలలో B.Com డిగ్రీ పూర్తి చేశాడు.
- ఆ తర్వాత మంగళూరులోని SDM న్యాయ కళాశాలలో న్యాయ పట్టా పొందారు.

## Articles Related to Governor

- గవర్నర్ రాష్ట్ర ప్రథమ పౌరుడు.
- రాష్ట్రానికి అధిపతి
- రాష్ట్ర పరిపాలన గవర్నర్ పేరు మీద జరుగుతుంది.
- గవర్నర్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారుడిగా కొనసాగుతాడు.
- గవర్నర్ గూర్చి వివరించే నిబంధనలు – 153-162 (6వ భాగం) )
- 153వ నిబంధన ప్రకారం గవర్నర్ పదవి రాష్ట్రంలో ఉంటుంది.
- రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఉంటారు.
- రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్.
- ప్రతి 15 రోజులకు ఒకసారి గవర్నర్ రాష్ట్రంలో గల పరిస్థితులను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపుతారు.
- దేశంలో మొదటి మహిళా గవర్నర్ - సరోజిని నాయుడు (ఉత్తరప్రదేశ్)
- దేశంలో 2వ మహిళా గవర్నర్ - పద్మజా నాయుడు (పశ్చిమబెంగాల్)
- రాష్ట్ర శాసనశాఖలో అంతరభాగం- గవర్నర్
- తెలంగాణ రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చే వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ తెలంగాణ రాష్ట్రానికి గవర్నర్ గా కొనసాగుతారు అని ఏ.పి. రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 తెలుపుతుంది.

## Governor Qualifications

- భారతీయ పౌరుడైవుండాలి.
- కనీస వయస్సు 35 సంవత్సరాలు నిండివుండాలి.
- లాభాదాయకమైన పదవి ఉండరాదు.
- చట్ట సభల్లో సభ్యత్వం ఉండరాదు.

## Governor Appointment & Tenure

- 155వ నిబంధన ప్రకారం ప్రధాన మంత్రి సూచన మేరకు గవర్నర్‌ను నియమిస్తారు.
- గవర్నర్ చేత ప్రమాణ స్వీకారం చేయించేది - హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- రాష్ట్రపతి ఒకే వ్యక్తిని 2 లేదా ఎక్కువ రాష్ట్రాలకు గవర్నర్ గా నియమించవచ్చు.
- గవర్నర్ నియామక పద్ధతిని కెనడా నుండి స్వీకరించారు.
- రాజ్యాంగ ప్రకారం గవర్నర్ పదవికాలం - 5 సంవత్సరాలు
- వాస్తవంగా రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంత వరకే గవర్నర్ పదవిలో కొనసాగుతారు.
- గవర్నర్ తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి ఇవ్వాలి.

- గవర్నర్ ను పదవి నుండి తొలగించేది రాష్ట్రపతి,
- ఏ కారణం చేతనైనా గవర్నర్ పదవి ఖాళీ అయితే 7 నెలలలోపు భర్తీ చేయాలి.
- కొత్త గవర్నర్ వచ్చే వరకు వేరే రాష్ట్ర గవర్నర్ కు అధనపు భాద్యతలను రాష్ట్రపతి కల్పిస్తారు.

**ALSO READ: ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రుల జాబితా**

## Governor Emoluments

- గవర్నర్ జీతభత్యాలు నిర్ణయించేది - పార్లమెంట్
- ప్రస్తుతం గవర్నర్ నెలసరి వేతనం - 1,10,000
- వార్షిక పెన్షన్ - 6లక్షల 60 వేలు.
- రాష్ట్ర సంఘటిత నిధి నుండి జీతభత్యాలను స్వీకరిస్తారు.
- భారత సంఘటిత నిధి నుండి పెన్షన్ ను స్వీకరిస్తారు.
- ఒకే వ్యక్తి 2 లేదా ఎక్కువ రాష్ట్రాలకు గవర్నర్ గా పనిచేసినట్లయితే ఆయా రాష్ట్రాలు గవర్నర్ వేతనాన్ని సమానంగా చెల్లిస్తాయి.
- గవర్నర్ అధికార నివాసంను - రాజ్ భవన్ గా పిలుస్తారు.
- రాష్ట్ర రాజధాని నగరంలో రాజ్ భవన్ ఉంటుంది.
- దేశంలో ఆర్థిక అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు కూడా గవర్నర్ వేతనం మారదు.
- రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్య, ఆరోగ్య, రవాణా సౌకర్యాలను కల్పిస్తుంది.

## Governor Powers & Functions

రాష్ట్ర గవర్నర్ యొక్క అధికారాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

### 1. Legislative Powers (శాసన అధికారాలు)

- రాష్ట్ర శాసనశాఖలో అంతరభాగం, 3వ సభగా గవర్నర్.
- 174వ నిబంధన ప్రకారం గవర్నర్ శాసనసభా సమావేశాలను ఏర్పాటు చేయడం, నిరవధికంగా సమావేశాలను వాయిదా వేస్తారు.
- 174వ నిబంధన ప్రకారం గవర్నర్ శాసనసభలో విశ్వాసం కల్గిన ముఖ్యమంత్రి సూచన మేరకు శాసనసభను రద్దు చేస్తారు.

- 333 నిబంధన ప్రకారం ముఖ్యమంత్రి సూచన మేరకు గవర్నర్ ఒక ఆంగ్లో ఇండియన్ ను నియమిస్తారు. శాసనసభకు)
- 171వ నిబంధన ప్రకారం ముఖ్యమంత్రి సూచన మేరకు గవర్నర్ విధాన పరిషత్ కు 1/6 వ వంతు సభ్యులను నియమిస్తారు. (కళలు సాహిత్యం , సమాజ సేవ, శాస్త్ర సాంకేతిక ఇతర రంగాల్లో అనుభవం గలవారు)
- 213 నిబంధన ప్రకారం గవర్నర్ శాసనసభ సమావేశంలో లేనప్పుడు ముఖ్యమంత్రి నాయకత్వాన గల కేబినేట్ మంత్రులు లిఖిత పూర్వకం సిపారసు చేసినట్లయితే ఆర్డినెన్స్ ను జారీ చేస్తారు.
- ఆర్డినెన్స్ పరిమితి కాలం - 6 నెలలు
- గరిష్ట కాలపరిమితి - 7 1/2 నెలలు.
- శాసనసభ సమావేశం ప్రారంభం అయిన రోజు నుండి 6 వారాల లోపు ఆర్డినెన్సు ఆమోదించినట్లయితే చట్టంగా మారుతుంది. లేని యెడల రద్దు అవుతుంది. -
- రాష్ట్ర గవర్నర్ ప్రసంగ పాఠాన్ని తయారుచేసేది ముఖ్యమంత్రి అధ్యక్షతన గల కేబినెట్ మంత్రులు.
- రాష్ట్ర శాసనసభ గవర్నర్ ప్రసంగ పాఠానికి ధన్యవాధాలను తెలిపే తీర్మానాన్ని ఆమోదించాలి. లేని యెడల మంత్రిమండలి రద్దవుతుంది.
- గవర్నర్  ప్రసంగ పాఠానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానాన్ని ప్రభుత్వం తరుపున అధికార పక్ష సభ్యుడు లేదా మంత్రి శాసనసభలో ప్రవేశపెడతారు.

| AP Study Notes: | |
|---|---|
| Andhra Pradesh Geography (ఆంధ్రప్రదేశ్ జాగ్రఫీ) | Andhra Pradesh Government Schemes (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పధకాలు) |
| Andhra Pradesh Current Affairs (ఆంధ్రప్రదేశ్ కరెంటు అఫైర్స్) | Andhra Pradesh State GK |
| Andhra Pradesh History (ఆంధ్రప్రదేశ్ చరిత్ర) | |

## 2. Executive Powers (కార్యనిర్వాహక అధికారాలు)

- రాజ్యాంగ ప్రకారం గవర్నర్ కు నామమాత్రమైన కార్యనిర్వాహక అధికారాలు ఉంటాయి.
- 164(ఎ) నిబంధన ప్రకారం గవర్నర్ మెజార్టీ పార్టీ నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తారు.
- ముఖ్యమంత్రి సూచన మేరకు క్రింది వారిని నియమిస్తారు
- 1. రాష్ట్ర మంత్రులు

- 2. అడ్వకేట్ జనరల్
- 3. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, సభ్యులు
- 4. రాష్ట్ర ఎన్నికల కమిషనర్
- 5. రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్, సభ్యులు
- 6. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్, సభ్యులు
- 7. రాష్ట్ర లోకాయుక్తా
- 8.రాష్ట్ర విశ్వవిద్యాలయాల వైస్ చాన్సులర్స్
- 9. రాష్ట్ర అధికార భాషా సంఘం ఛైర్మన్, సభ్యులు
- 10. జిల్లా న్యాయమూర్తులు

## 3.Financial Powers (ఆర్థిక అధికారాలు)

- రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశాలను ఏర్పాటు చేసి, ప్రారంభించే అధికారం గవర్నర్ కు ఉంటుంది.
- రాష్ట్ర ఆర్థిక మంత్రి గవర్నర్ ముందస్తు అనుమతితో బడ్జెట్ ను మొదటగా శాసన సభలో ప్రవేశపెట్టాలి.
- శాసన సభ ఆమోదించిన బడ్జెట్ ను విధాన పరిషత్ 14 రోజుల లోపు ఆమోదించాలి.
- రాష్ట్ర శాసనసభ ఆమోదంతోనే బడ్జెట్ అమలులోకి వస్తుంది.
- రాష్ట్ర గవర్నర్ ప్రతి 5 సంవత్సరం లకు ఒకసారి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.
- రాష్ట్ర ఆర్థిక సంఘంలో ఛైర్మన్, 4 గురు సభ్యులు ఉంటాయి.
- రాష్ట్ర ఆర్థిక సంఘం వార్షిక నివేదికను గవర్నర్ కు సమర్పిస్తుంది.
- గవర్నర్ రాష్ట్ర ఆర్థిక సంఘం వార్షిక నివేదికను పరిశీలించిన తర్వాత శాసనసభకు పంపుతారు.
- రాష్ట్ర ఆర్థిక సంఘం గూర్చి వివరించే నిబంధన - 243(I)
- రాష్ట్ర బడ్జెట్ గూర్చి వివరించే నిబంధన - 202. - 266వ నిబంధన రాష్ట్ర సంఘటిత నిధి
- 267(1) రాష్ట్ర ఆఘుంతక నిధి గూర్చి వివరిస్తుంది.
- రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు సహాయం చేయలేనప్పుడు గవర్నర్ తన దగ్గర గల అఘుంతక నిధి నుండి డబ్బులు ఖర్చు పెడతారు.

## 4. Judicial Powers (న్యాయ అధికారాలు)

- 161వ నిబంధన ప్రకారం గవర్నర్కు క్షమాభిక్ష అధికారాలు ఉంటాయి.
- ఉరిశిక్ష పైన క్షమాభిక్ష పెట్టే అధికారం గవర్నర్ కు ఉండదు.

- ముఖ్యమంత్రి అధ్యక్షతన గల కేబినెట్ మంత్రుల లిఖిత పూర్వక సిఫారసుల మేరకు గవర్నర్ నేరస్తులకు క్షమాభిక్షను పెడతారు. ( శిక్షను తగ్గించడం, శిక్షా స్వభావాన్ని మార్చడం, శిక్ష అమలు కాలాన్ని వాయిదా వేయడం, శిక్షను పూర్తిగా రద్దు చేయడం.)
- జిల్లా న్యాయమూర్తులను నియమించే అధికారం గవర్నర్‌కు ఉంటుంది.

**Download Static GK(ప్రసిద్ధ పర్యాటక మరియు వారసత్వ ప్రదేశాలు) PDF**

### 5.Discriminatory Powers (విచక్షణా అధికారాలు)

- దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమలులో ఉన్నపుడు గవర్నర్ వాస్తవ అధికారాలను నిర్వహిస్తారు.
- శాసనసభా ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రానప్పుడు గవర్నర్ తన విచక్షణా అధికారంతో ముఖ్యమంత్రిని నియమిస్తారు.
- గవర్నర్ నిర్దేశించిన గడువులోపు ముఖ్యమంత్రి శాసనసభలో బలనిరూపన చేసుకున్నట్లయితే పదవిలో కొనసాగుతారు. లేనియెడల పదవిని కోల్పోతారు.